Regd. No. H. 18

విడి ప్రతి 0-30 పై.

శుక్రవారం 26-6-70

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 42 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 25

AWAIT
OPENING
★★★
Bombay Dyeing
Mills Show Room
AT NELLORE

నెల్లూరు శ్రీ లీలామహల్లో
28-6-70 ఆదివారంనుండి
ఉదయం ఆటతో ప్రారంభం
BANDITS in MILAN
(గజదొంగల బ్యాంకుల దోపిడి)
ఫార్తి సెన్సెస్,
సినిమాస్కోప్ కలర్ చిత్రం.

# రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల తీరుతెన్నులు

## ఇదెక్కడి ప్రజాస్వామ్యం? సుకర్ణో 'గైడెడ్ డెమొక్రసీ' కంటే ఘోరం!

### పోలీసులే సర్పంచ్‌లకు విడుదులు ఏర్పాటు చేశారని మంత్రి సిద్దారెడ్డిగారే లబోదిబో మన్నారు!

పంచాయతీ ఎన్నికల తీరుతెన్నులు ఆంధ్ర పాఠకులోకానికి బాగా తెలిసినవే. ఈసారి అవి ఇంకా విస్తృతంగా జరిగాయి. ఒక్క ప్రభుత్వానికి తప్ప అందరికీ ఇవి జరిగిన పద్ధతి, విభిన్నాలంగా జరిగిన హింసాకాండ హత్యలు వగైరాలు ఆగుతున్నను కలిగించాయి. అంతేకాక పంజాబ్‌లోవలె మన రాష్ట్రంలోకూడా పంచాయతీలను రద్దు ఎందుకు చేయకూడదన్న భావం కూడా పలువురిలో కనిపిస్తున్నది.

రాయలసీమ జిల్లాలు హత్యలకు ప్రసిద్ధి చెందినవే. కాని పోలింగు బూత్‌లో కొట్లాటజరగడం, తొమ్మిదిమంది ప్రాణాలు పోవడం రాయలసీమ చరిత్రలోకూడా అరుదనే చెప్పవలసి వుంటుంది. ఇక సర్కార్ జిల్లాలలో జరిగిన దెబ్బలాటలు, హింసాయుతమైన సంఘటనల విషయం చెప్పనే అక్కరలేదు.

విధోవిధంగా ఎన్నికలు జరిగాయి కదా అంటే, అసలుకథ ఇప్పుడే ప్రారంభమైనట్లుంది. ఎన్నిక ఫలితాలు వెలువడిన నాటి నుంచే సర్‌పంచులు మాయంకావడం మొదలుపెట్టారు. పట్టణాల్లో ను జిల్లా కార్యస్థానాల్లోను వీరికి ప్రత్యేక విడుదులు ఏర్పాటయాయి. వీరికి, నాకు తెలిసిన కొన్నింటి విడిదులనుబట్టిచూస్తే, అన్నిసౌకర్యాలు రాచరికవుస్తాయని ఏర్పాటయాయి. వారికి, పాపం, లోపించింది ఒకటే. ఒకసారి లోపలికి ప్రవేశించిన తరువాత బైటికి వచ్చే స్వేచ్ఛలేదు. నిజానికి స్వేచ్ఛ ఎవరికి కావాలి? ఎన్నడూ ఊహించడానికి కూడా వీలులేని సౌకర్యాలు, సౌఖ్యం, పరిమిత కాలంవరకే జనప్పటికీ లభ్యమైనప్పుడు మిగతావిషయాలు ఆలోచనలు అన్నీ అప్రస్తుతాలే.

పోలీసు అధికార్లకుకూడా తెలుసు యీ విడిదులు, నిర్బంధాలని. కాని ఎవరు కంప్లెయింటు చేయకపోతే వారుమాత్రం ఏంచర్య తీసుకోగలరు? ఒకవేళ తీసుకో దలచుకున్నా వీరిఉద్యోగాలు దక్కుతాయా?

ఈ విడుదలను నిర్వహిస్తున్న వారిలో కేవలం స్థానిక పెత్తందార్లేకాదు, రాజ

### మా హైదరాబాదు విలేఖరి

ధానిలో అత్యున్నతమైన రాజకీయ పదవుల నలంకరిస్తున్నవారే పలువురు వున్నారు.

ఉదాహరణకు మంత్రి శీలం సిద్దారెడ్డి గారిని తీసుకోండి. ఈయనకు దురదృష్టం కొద్ది కొంతకాలంగా ఆరోగ్యం సంతృప్తిగా లేదు. డాక్టర్ల సలహాపై విశ్రాంతి తీసుకుంటున్నారు. జనా పంచాయతీ ఎన్నికలు వచ్చాయంటే తమజిల్లా ఖమ్మంలో మకాం పెట్టారు. చాలాకాలంగా ఖమ్మంజిల్లాకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యంలేదు. అలాంటిది ఇప్పుడు ఇద్దరు ఆ జిల్లాకు చెందిన వారు మంత్రులుగా వున్నారు. ఉభయులు ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారికి చాలా కావలసినవారు. ఇద్దరి శాఖలు చాలా ముఖ్యమైనవి. స్థానికంగా చాలాకాలంనుంచి వీరి వుభయులకు పడడంలేదు. క్రితం పది సంవత్సరాలనుండి ఖమ్మం జిల్లా పరిషత్తు అంతరంగిక వ్యవహారాల మంత్రి జలగం వెంగళరావుగారి వర్గం స్వాధీనంలోవుంది. 1964 వరకు వీరిద్దరు నీలం సంజీవరెడ్డి గారి ముఠాకు చెందినవారే కనుక ఇద్దరూ కలిసి కమ్యూనిస్టులు బలంగానున్న ఈ జిల్లాను కమ్యూనిస్టుల బారినుంచి రక్షించారు. ఆ తర్వాత వీరుభయుల్లో పోటీ ముమ్మరంగా జరుగుతూవచ్చింది. గ్రామ పంచాయతీలు మొదలు జిల్లా కేంద్ర సహకార సంఘందాక హోరాహోరీ పోటీ జరిగింది. కమ్యూనిస్టుల్లో చీలికలు ఏర్పడడం కూడా వీరికి కొత్తబలాన్ని చేకూర్చింది. ఒక వర్గం వెంగళరావుగారికి చేరువైతే మరొకటి సిద్దారెడ్డిగారికి సన్నిహితమైంది.


పంచాయతీ ఎన్నికల్లోకూడా వుభయ కమ్యూనిస్టులు చెరొకవైపుమొగ్గుచూపారు. ఇక్కడకు అందుతున్న వార్తలనుబట్టి మొత్తంమీద అంతరంగిక శాఖా మంత్రి గారిదే పైచేయని చెప్పాలి. వీరికి కొన్ని ప్రాంతాల్లో మార్క్సిస్టుల బలం లభించింది. అలాగే డాంగేయులు సిద్దారెడ్డిగారి వర్గానికి సహాయం చేశారంటారు. ఎవరైనా వూరికే ఎందుకు సహాయం చేస్తారు. కొన్ని ప్రాంతాల్లో పంచాయతీలను వుభయ కమ్యూనిస్టులకు మంత్రులు ఇద్దరు అప్పచెప్పక తప్పలేదు.

సిద్దారెడ్డిగారు భద్రాచలంలో విలేఖరులతో మాట్లాడుతూ ఒక ఫిర్యాదు చేశారు. పోలీసులే ఎన్నికైన సర్పంచ్‌లను మాయంచేసి వారిని మరెవరితోను కలవనీయకుండా దాచేశారని వారి ఆరోపణ. ఆయన ఆరోపణ ఎవరిమీదనో స్పష్టమే కదా. పోలీసుమంత్రిగారు పంచాయతీ సమితులను దక్కించుకునేటందుకు తమ ప్రభుత్వ బలగాన్ని వినియోగించుకున్నారని వారి ఉద్దేశమని వేరే చెప్పనక్కరలేదు. ఇక పోలీసులే చట్టవిరుద్ధంగా సర్పంచులకు విడుదులు ఏర్పాటుచేసి కావలా కాస్తుంటే, మంత్రిగారు ఎవరికి చెప్పుకోగలరు? ఇలాంటి ఆరోపణలు, పరిస్థితి అపూర్వమైనవి. మన ముఖ్యమంత్రిగారు సహనశీలురు. పైగా ఆయనకు కావలసింది శాంతి. ఎవరు గెలిచినా తమకు అండగానే ఉంటారు కాబట్టి ఆయన జోక్యం చేసుకొనడమెందుకు!

కాంగ్రెస్ నామమాత్రంగానైనా పార్టీ పద్ధతిన పంచాయతీ ఎన్నికల్లో పాల్గొనలేదు. పార్టీ పద్ధతిన పోటీచేయాలంటే, పార్టీ అభ్యర్థులను నిర్ణయించి, వారినే ఎన్నుకొనమని బలపరచమని పార్టీ అనుయాయులందరికీ చెప్పాలి. ఇది చాలా ప్రమాదకరమైనది. ఒక వర్గం అభ్యర్థిని ఎంపిక చేస్తే మరొక వర్గం ఎదురుతిరుగుతుంది. కాని ఎవరుగెలిచినా, వారు నావాళ్లేఅంటే ఒకపార్టీవారైనా కొట్టుకోవచ్చారు. కాని పైనాయకత్వానికి తలనొప్పి ఉండదు. అందువల్ల గ్రామాలను పార్టీ పేర చీల్చారన్న అపనిందకూడా కాంగ్రెస్‌పై వుండదు. ఉభయతారకమన్నమాట.

పంచాయతీసమితి ఎన్నికలు కూడా జరిగితే కాని ఏ వర్గం— ఏ మంత్రివర్గం

—కొరవ 7వ పేజీలో



(పి. వి. ఎక్. కళాశాల వ్యవస్థాపకులు "విద్యాపోషక"

**పాములపాటి బుచ్చినాయుడుగారు**

14-6-70 తేది ఆదివారము ఉదయం 7-40 నిమిషములకు హృద్రోగముచే హఠాత్తుగా దివంగతులైరి. 28-6-70 ఆదివారం ఉదయం పెద్దకర్మ నిడుబ్రోలులో జరుగును.

**పాములపాటి వెంకటసుబ్బమ్మ, జి. వి. చౌదరి, నన్నపనేని వేంకటసుబ్బారావు.**

నిడుబ్రోలు 16-6-70.

DWARAKA

Stockists:

MAFATLAL GROUP MILLS
WHOLE SALE AND RETAIL CLOTH MERCHANTS
TRUNK ROAD—NELLORE
Telephone: 946.

Latest & Moderate Varieties Available.

Rates fixed by the Government & Mills.

మొలక గ్యారంటీ!

హైబ్రిడ్ సజ్జ

అన్నపూర్ణ సీడ్ ఫారం ఇండస్ట్రీస్ —
వాల్గాా (మహారాష్ట్ర) — బ్రాంచి : హైదరాబాదు

వారి ప్రసిద్ధమైన, శ్రేష్ఠమైన హైబ్రిడ్ సజ్జ (హెచ్. బి. 1, హెచ్. బి. 3, హెచ్. బి. 4) విత్తనము మావద్ద సిద్ధంగావున్నది. మొలక గ్యారంటీ యివ్వబడును. ధర సరసము. మొక్కజొన్న విత్తనంకూడా వున్నది.

వ్యాపారస్తులకు కమిషన్ యివ్వబడును.

— నెల్లూరు, ఒంగోలు, చిత్తూరుజిల్లాలకు డీలర్లు —

రైతు డిపో - కొరకాను, నెల్లూరు.

(ఫోను: 556)

